**Eenadu**

# ఎక్స్‌కేడర్ పోస్టుల సృష్టికి ప్రభుత్వ నిర్ణయం

**ఈనాడు, హైదరాబాద్:** కొత్త జిల్లాల ఏర్పాటు నేపథ్యంలో పరిపాలన పరమైన అవసరాల కోసం ఐఏఎస్‌లలో ఎక్స్‌కేడర్ పోస్టులను సృష్టించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ముఖ్యకార్యదర్శి, కార్యదర్శి, అదనపు కార్యదర్శి, సంయుక్త, ఉప కార్యదర్శి స్థాయి పోస్టులను సృష్టించేందుకు అనుమతించింది.